# అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ






అగ్ని ప్రమాద సమయంలో క్షత గాత్రులను ఎలా తరలించాలో చూపిస్తున్న ఫైర్ అధికారులు

ఆనందపురం: ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తాళ్లవలస అగ్నిమాపక కేంద్రం అధికారి ఎం.వి.రమణ చెప్పారు. శొంత్యాం పంచాయతీ మిందివానిపాలెంలో ఉన్న వీతం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాల నివారణ పై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవీ రమణ మాట్లాడుతూ విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు అపార్ట్‌మెంట్లు ఉన్నచోట అగ్నిప్రమాదాలు సంభవించేటప్పుడు ప్రజలు వాటి బారిన పడకుండా తప్పించుకోవడానికి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అత్యవసర ద్వారాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నిబంధనలు పాటించని నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని చెప్పారు. ఈ సందర్భంగా ప్రమాదాలు సంభవించేటప్పుడు తీసుకోవాల్సిన చర్యలు గురించి సోదాహరణంగా వివరించారు.

కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎస్.రామచంద్రరావు, మెయింటెన్స్ ఇన్‌చార్జి వై.సత్యనారాయణ పాల్గొన్నారు.


సాక్షి Sun, 24 June 2018
epaper.sakshi.com/c/29844724


# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ఆనందపురం : మిందివానిపాలెం సమీపంలోని వీతం ఇంజినీరింగ్ కళాశాలలో చిట్టివలస అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మాక్‌డ్రిల్ ద్వారా చేసి చూపించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఏవీ.రమణ, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ఎన్.రామచంద్రరావు, వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.